క్లుప్తంగా

శ్రీవాసవీ మాతకు లక్ష పుష్పార్చన



లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న అర్చకుడు

సూర్యాపేటటౌన్ : శ్రీ వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో 6వ రోజు శనివారం లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు. వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వాసవీ మాత పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ వాసవీ మాత ఆలయం ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, వాసవీ మాలధారణ నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్, కలకోట లక్ష్మయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నివాళి

అర్వపల్లి : బొల్లంపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కేసాని రామనర్సయ్య తల్లి, సీనియర్ నాయకురాలు కేసాని అనసూయమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె మృతదేహానికి యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డిలు శనివారం వేర్వేరుగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కేసాని రాహుల్, కుంభం సతీష్, కోటిప్రసాద్, మనోహర్, సంపత్, జలేందర్, శేఖర్, పరమేశ్, విక్రమ్, సర్దార్, శ్రీకాంత్, కిరణ్ తదితరులు ఉన్నారు.

పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం

మద్దిరాల : మండల కేంద్రంలో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లయ్య శనివారం ఏఎస్‌ఐగా పదోన్నతి పొందారు. దీంతో తోటి సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.

గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై కళాజాతా



ఐలాపురంలో కళాజాతా నిర్వహిస్తున్న సాంస్కృతిక కళాబృందం సభ్యులు

చివ్వెంల : గ్రామాల్లో గంజాయి, డ్రగ్స్ నిర్మూలన, ఓటు వినియోగం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ శనివారం తెలంగాణ సాంస్కృతిక కళాబృందం ఆధ్వర్యంలో కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటా-పాట ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు పాలకుర్తి శ్రీకాంత్, ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతురాజు శిరీష, గ్రామస్తులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

అర్వపల్లి : పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు తమవంతు కృషి చేయాలని అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్ ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పుష్పవతి కోరారు. పాఠశాల పీడీ, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.మల్లేష్ జన్మదినం సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల జన్మదినం సందర్భంగా మిఠాయిలు పంచే కార్యక్రమాన్ని కొంతకాలంగా నిలిపివేసి మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగయ్య, వీరయ్య, మల్లేష్, ప్రశాంతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనపై అవగాహన

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో 100రోజుల నిక్షయ శివిర్ వైద్య శిబిరంను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్ మాట్లాడారు. గ్రామస్తులకు టీబీ వ్యాధి లక్షణాలు, సంక్రమించు విధానం, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఒకరి నుంచి ఒకరికి టీబీ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లలిత, టీబీ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ఎంఎల్‌హెచ్‌పీ వాణి, ఎస్‌టీఎల్‌ఎస్ వెంకట్, ల్యాబ్‌టెక్నీషియన్ చొక్కయ్య, ఎస్‌టీఎస్ కిరణ్, హెల్త్ అసిస్టెంట్ దుర్గమ్మ, ఆశ కార్యకర్తలు సైదమ్మ, సుధ పాల్గొన్నారు.



శిబిరంలో పాల్గొన్న వైద్యసిబ్బంది


పెరిగిన ఓటర్ల సంఖ్య

- తుంగతుర్తి నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,61,357
- గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే 12,801 మంది అధికం

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే ప్రస్తుత ఎన్నికల సమయంలో మహిళా ఓటర్ల సంఖ్య పెరిగింది. ఓటు హక్కు ప్రాధాన్యతపై గ్రామాలలో అవగాహన కల్పించడం వల్ల ఎక్కువ సంఖ్యలో యువత ఓటు హక్కు నమోదుకు ఆసక్తి కనబరిచినట్లు అధికారులు పేర్కొంటున్నారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల నేపథ్యంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండటంతో జనవరి 6వ తేదీన ఎన్నికల సంఘం ఓటరు జాబితాను విడుదల చేసింది.

మహిళా ఓటర్లదే ఆధిక్యం..

తుంగతుర్తి నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల కంటే ఈసారి 12,801 మంది పెరిగారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో 2,55,017 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,27,578 మంది, మహిళలు 1,27,431 మంది ఇతరులు 8 మంది ఉన్నారు. గత నెలలో విడుదల చేసిన జాబితా ప్రకారం నియోజకవర్గంలో 2,61,357 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,29,654 మంది, మహిళలు 1,31,697 మంది, ఇతరులు ఆరుగురు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్లు 2043 మంది అధికంగా ఉన్నారు.



మండలాల వారీగా ఓటర్ల వివరాలు :

మండలం	పురుషులు	మహిళలు	మొత్తం
మోత్కూరు	13529	13842	27371
అడ్డగూడూరు	11295	11680	22975
శాలిగౌరారం	19889	20392	40284
జాజిరెడ్డిగూడెం	12110	12387	24497
నూతనకల్	14429	14489	28918
మద్దిరాల	12546	12697	25243
తుంగతుర్తి	17200	17185	34385
నాగారం	12144	12438	24585
తిరుమలగిరి	16512	16587	33099

నోట్ : శాలిగౌరారం మండలంలో ముగ్గురు ట్రాన్స్‌జెండర్లు, నాగారం మండలంలో ముగ్గురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు.

3న క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న యాస రాంకుమార్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా జిల్లా లీగల్ సర్వీసెస్ సూర్యాపేట, అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో సోమవారం రాయినిగూడెంలోని వికాస్ ఫార్మసీ కాలేజీలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి తెలిపారు. శనివారం అక్షర ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, కిడ్నీ క్యాన్సర్, యూరినల్ క్యాన్సర్, నోటి క్యాన్సర్‌లపై అవగాహన సదస్సు, ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో అక్షర ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాస్, బత్తిని ఉపేందర్, షేక్ నజీర్ భాషా, సొల్లేటి ఉపేంద్ర చారి, రమేష్ బాబు, కె.రామచంద్రయ్య, యాస శ్రుతి, షేక్ యూసుఫ్, గౌరిశెట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రేపు కంటి వైద్యశిబిరం

భానుపురి : రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో ఈ నెల 3న వరంగల్‌కు చెందిన మాక్స్ శరత్ లేజర్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే వైద్యపరీక్షలకు పెన్షనర్లు తమ హెల్త్ కార్డులను వెంట తెచ్చుకోవాలని సూచించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఝాన్సీ

భానుపురి : మాల బంటి హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్, హైకోర్టు అడ్వకేట్ ఝాన్సీ గెడ్డం డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని మాల బంటి నివాసంలో కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై తీవ్రమైన దాడులు జరిగినప్పుడు చట్టప్రకారం ఎస్పీ, కలెక్టర్ తక్షణమే స్పందించి బాధితుల కుటుంబాన్ని సందర్శించాల్సిన బాధ్యత ఉంటుందని ఆమె గుర్తుచేశారు. అధికారులకు దళితులపై ప్రేమ లేకపోయినా చట్టాన్ని మాత్రం తప్పకుండా గౌరవించి తీరాల్సిందేనని తెలిపారు. హత్య కేసుపై నిజాయితీ గల ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను నియమించి తగిన సమయంలోపు చార్జ్‌షీట్ దాఖలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మహాసంగ్రామ సభను జయప్రదం చేయాలి



తుంగతుర్తిలో మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తుంగతుర్తి : హైదరాబాద్‌లో ఈ నెల 7న జరిగే లక్ష డప్పులు, వెల గొంతుల మహాసంగ్రామ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. శనివారం మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్‌కు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధించేంతవరకు పోరాటం ఆపేది లేదని తెలిపారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే ఈ పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని కోరారు. అనంతరం మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ సైదులు, మల్లేపాక రవీందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పోలేపాక వీరమల్లు, ఆకారపు భాస్కర్, మల్లెపాక సాయిబాబా, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగారం : హైదరాబాద్‌లో ఈ నెల 7న జరిగే లక్ష డప్పులు, వెల గొంతులు కళాకారుల రథయాత్ర సభకు మాదిగలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని లక్ష డప్పులు, వేల గొంతులు తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు చిప్పలపల్లి మల్లేష్ కోరారు. లక్ష డప్పులు, వెల గొంతులు రాష్ట్ర కళామండలి సభ్యులు చేపట్టిన బస్సుయాత్ర శనివారం మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా వారికి స్వాగతం పలికి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళామండలి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కాటేపాక శంకర్, జిల్లా అధ్యక్షుడు ఎర్ర అనుదీప్, మండల అధ్యక్షుడు వంగూరి నరేష్, కందుకూరి రవి, గుడిపాటి కోటేష్, వేముల నాగరాజు, వెంకటేష్, శ్రావణ్, తడకమళ్ల నాగమల్లు, నిహారిక, లక్ష్మయ్య, మహేష్, నరేష్, శేఖర్, సోమనర్సయ్య, మల్లయ్య, సోమయ్య, శోభన్‌బాబు, అంజయ్య, వెంకన్న పాల్గొన్నారు.



నాగారం : మాట్లాడుతున్న కళామండలి సభ్యులు

మార్కండేయ స్వామి జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రంలో పద్మశాలీ మార్కండేయ సంఘం ఆధ్వర్యంలో శనివారం మార్కండేయ స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీ భవన్‌లో మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ మార్కండేయ సంఘం నాయకులు కోటా రామస్వామి, ఎనగందుల గిరి, పెండెం మధుసూదన్, పెండెం వెంకన్న, పెండెం సత్యనారాయణ, ఎనగందుల సంజీవ, గూడూరి శ్రీనివాస్, రచ్చ చంద్రమౌళి, గణేష్, జ్యోతి బాసు, సాంబశివ, మధు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్



భానుపురి : బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు



నూతనకల్: కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

భానుపురి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ శనివారం స్థానిక పాత వ్యవసాయ మార్కెట్‌లో బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో ఉన్న 40 కోట్ల మంది కార్మికుల ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా బడ్జెట్ రూపకల్పన చేశారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుగురి గోవింద్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పులుసు సత్యం, సీఐటీయూ నాయకులు వల్లపు దాసు సాయికుమార్ పాల్గొన్నారు.

తెలంగాణకు తీవ్ర అన్యాయం

తుంగతుర్తి : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశాభివృద్ధికి వినియోగించుకోవాల్సిన బడ్జెట్‌ను కేంద్రంలోని బీజేపీ తన స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకుంటోందని విమర్శించారు. కేంద్రం తన నిర్ణయాలను పునర్ సమీక్షించుకోవాలని కోరారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎంపీలు ఉండి ఏం సాధించినట్లు అని ప్రశ్నించారు. ఆయనతో పాటు సీపీఎం నాయకులు అంతయ్య, విజయమ్మ, విష్ణుమూర్తి ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నూతనకల్ : మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కందాల శంకర్‌రెడ్డి మాట్లాడారు. బడ్జెట్‌లో వ్యవసాయరంగాన్ని, విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కూసు సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల జనార్దన్, శ్రీనివాస్, పులుసు లింగయ్య, జటంగి మహేష్, మున్నా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అంకెల గారడీగా కేంద్ర బడ్జెట్



కేంద్ర బడ్జెట్ అంకెల గారడీలా ఉంది. బడ్జెట్‌లో రైతులకు ఎలాంటి భరోసా ఇవ్వలేదు. వ్యవసాయ రంగానికి నిధులు పెంచలేదు. పంటలకు మద్దతు ధర ఊసే లేదు. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలను విస్మరించారు. సబ్సిడీలను పూర్తిగా తగ్గించి ప్రజలపై పన్నుల భారం మోపారు.

– మల్లు నాగార్జున రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి

కార్పొరేట్ శక్తులకు అనుకూలం

పెన్‌పహాడ్ : కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న సమ్మె

అర్వపల్లి : తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు దిగిన ఉపాధి హామీ పథకం సిబ్బంది శనివారం కూడా అర్వపల్లిలో పెన్‌డౌన్ సమ్మె చేపట్టారు. పేస్కేల్ చెల్లించాలని, పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని, నెల నెలా వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి సుధీర్‌రెడ్డి, ఈసీ నగేష్, టీఏలు యాదమ్మ, దీపిక, నాగమణి పాల్గొన్నారు.

'క్షమాపణ చెప్పాలి'

తిరుమలగిరి : రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సోనియాగాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు ధరావత్ సంతోష్‌నాయక్ అన్నారు. శనివారం తిరుమలగిరిలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రపతిపై సోనియాగాంధీ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంపై దాడి అని అన్నారు. సోనియాగాంధీ వ్యాఖ్యలు భారతీయుల మనోభావాలను దెబ్బ తీశాయని తెలిపారు.

నేడు బీసీల బహిరంగ సభ

నూతనకల్ : వరంగల్‌లోని ఆర్ట్స్ కళాశాలలో ఆదివారం నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధభేరీ సభను విజయవంతం చేయాలని బీసీ సంఘం జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న, పసుల అశోక్ యాదవ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సభకు బీసీలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతుల శ్రీను, వేల్పుల రఘు, కొడేటి ప్రదీప్, వేల్పుల ఉదయ్, వెంకన్న పాల్గొన్నారు.

దేవరపెట్టె మహాయాత్రకు స్వాగతం



మద్దిరాల : దేవరపెట్టెకు స్వాగతం పలుకుతున్న గొల్ల కురుమలు

మద్దిరాల : మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం చీకటాయిపాలెం నుంచి పెద్దగట్టుకు తరలిస్తున్న దేవరపెట్టె శనివారం మద్దిరాలకు చేరుకుంది. దీంతో స్థానిక గొల్ల కురుమలు దేవరపెట్టెకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గొల్ల కురుమలు పాల్గొన్నారు.

నూతనకల్ : మహాయాత్రగా గొల్లగట్టుకు వెళ్తున్న దేవరపెట్టెకు శనివారం నూతనకల్ మండల కేంద్రంలో యాదవులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పసుల అశోక్ యాదవ్, గణేష్, మల్లయ్య, మున్నా వెంకన్న, వెంకటేష్, ఉప్పుల మణి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో దేవరపెట్టెకు స్వాగతం పలుకుతున్న యాదవులు

బాలల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి



మాట్లాడుతున్న శ్రీవాణి

చివ్వెంల : బాలల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూర్యాపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణం విజయకాలనీలోని బాలసదనంను సందర్శించి మాట్లాడారు. విద్యార్థుల సమస్యల గూర్చి అడిగి తెలుసుకున్నారు. మెనూ వివరాలను పరిశీలించారు. క్రమశిక్షణతో చదివి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్స్ వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్, బొల్లెద్దు వెంకటరత్నం, బట్టిపల్లి ప్రవీణ్ కుమార్, పెండెం వాణి పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



తుంగతుర్తి : వెలుగుపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో..

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని దోసపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసయ్య, ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత మామిడి వెంకన్న,ఉపాధ్యాయులు రాయికింది వెంకటేశ్వర్లు, విజయకుమారి, వెంకన్న, విప్లవకుమార్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని వెలుగుపల్లి జిల్లా ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఉపాధ్యాయులు అబ్బయ్య, ఎలిజబెత్, షరీఫ్, సాహిద, నాగయ్య, కల్పన, నివేదిత, యాదయ్య, అవిలేను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైట్ల పునరుద్ధరణ

అర్వపల్లి : సూర్యాపేట–జనగామ 365బీ హైవేపై రామన్నగూడెం వద్ద సెంట్రల్ లైట్లు కొంతకాలంగా వెలగడం లేదు. స్థానికులు స్వచ్ఛందంగా తాత్కాలికంగా మరమ్మతు చేయించి లైట్లను పునరుద్ధరించారు. ఇప్పటికైనా హైవే అధికారులు స్పందించి లైట్లను శాశ్వతంగా మరమ్మతు చేయించి ఏ సమస్య లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



హైవేపై వెలుగుతున్న సెంట్రల్ లైట్లు

గోదావరి జలాలు పెంపు

అర్వపల్లి : యాసంగి సీజన్‌కుగాను జిల్లాకు వారబందీ విధానంలో గోదావరి జలాలు ఇస్తున్నారు. శుక్రవారం రాత్రి గోదావరి జలాలను బయ్యన్న వాగు నుంచి పునరుద్ధరించారు. తొలుత 500క్యూసెక్కుల నీటిని వదలగా శనివారం 1,510 క్యూసెక్కులకు నీటిని పెంచారు. ఈ నీళ్లు 69, 70, 71 డిస్ట్రిబ్యూటరీలకు వదులుతున్నారు.

4న సూర్యక్షేత్రంలో రథసప్తమి వేడుకలు

- ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు
- పెద్ద సంఖ్యలో తరలిరానున్న భక్తులు



తిమ్మాపురంలోని సూర్యక్షేత్రం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతిస్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ నెల 4న ఉదయం సూర్యకిరణాలు స్వామి పాదాలపై పడనున్నాయి. సూర్యకిరణాలను తిలకించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. రథసప్తమి వేడుకల సందర్భంగా స్వామి, అమ్మవార్లను మాడ వీధుల్లో ఊరేగిస్తారు. అదే రోజు క్షేత్రంలో అభిషేకాలు, భజన కార్యక్రమాలు ఉంటాయి. సాయంత్రం 5 గంటలకు క్షేత్రంలో ఉషా, పద్మినీ ఛాయా సమేత సూర్యనారాయణస్వామి కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహిస్తారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు సౌర ఆరాధకుడు, క్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌స్వామి తెలిపారు.